


# నవభూమి వరంగల్

అనుబంధం

17 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## దమ్ముంటే

# రాజీనామా చెయ్

## మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సవాల్



**మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 :** మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని.. ఒకవేళ తనపై గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సవాల్ విసిరారు. నియోజకవర్గం అంతటా ఎమెల్యేపై వ్యతిరేకత ఉన్నదని నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మురళీనాయక్‌ను ప్రజలు అడ్డుకున్నారన్నారు. శనివారం సేవాలాల్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ శివారు అనంతారం వద్ద నిర్వహించిన వేడుకలకు శంకర్‌నాయక్ దంపతులు గిరిజనులతో కలిసి ర్యాలీగా బయలుదేరగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు.అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు ముందుగా ర్యాలీగా వెళ్తారని శంకర్‌నాయక్ ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో శంకర్‌నాయక్ వర్గీయులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం నెలకొని ఉద్రిక్తత చోటు చేసుకుంది. కొంత సమయం తర్వాత ఎమ్మెల్యే ర్యాలీ వెళ్లిన అనంతరం శంకర్‌నాయక్ ర్యాలీని పంపించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, సేవాలాల్ బాటలో నడవాలన్నారు. కాగా గుడి వద్ద ఎలాంటి ఘర్షణ జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఉత్సవాల అనంతరం శంకర్‌నాయక్ విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించామన్నారు.సబ్బండ వర్గాల పండుగలకు ప్రాధ్యానత ఇచ్చిందని, హిందువులకు బతుకమ్మ చీరలు, ముస్లింకు రంజాన్ కిట్లు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ మాయమయ్యాయని పండుగలకు ప్రాముఖ్యత లేకుండా చేసిందన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు వీటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతు రుణమాఫీ కాక, రైతుభరోసా అందక, తులం బంగారం, బోనస్ డబ్బుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని శంర్‌నాయక్ డిమాండ్ చేశారు.

## సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించిన

# గిరిజనులందరికీ దన్యవాదాలు



2

## కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య

# నాయకుల సమావేశం



**మహబూబాబాద్ / కేసముద్రం , నవభూమి:-** సమావేశంలో టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి సేవా ఘడ్ వద్ద సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ కమిటీ చైర్మన్ గా గిరిజన సాంప్రదాయ పద్ధతులలో గిరిజనులు ప్రజలతో భారీ ర్యాలీతో వెళ్లి సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.దీనిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మురళి నాయక్ తన ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, మహబూబాబాద్ నియోజకవర్గ ఏర్పాటు నుండి ఇప్పటివరకు 50 వేల పై చిలుకు మెజారిటీతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఖబర్దార్ శంకర్ నాయక్ నువ్వు రెండు పర్యాయాలు పదివేల లోపు మెజార్టీతో గెలిచిన చరిత్రనీది, నీ చరిత్ర కబ్జా కోర్, అవినీతి సొంత గిరిజన జాతినే మోసగించి చందాలతో, ప్రభుత్వ సిడిఎఫ్ నిధులతో నిర్మించిన సంతు సేవాలాల్ గుడి ప్రాంగణం మొత్తం నా సొంత ఇల్లు కష్టార్జితం అని చెప్పడం సిగ్గుచేటు. ఆ భూమి మొత్తం ప్రభుత్వ భూమి కాబట్టి దొంగతనంగా తీసుకున్న ఇంటి నెంబర్ను కూడా ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది. సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి ఆ పరిసర ప్రాంతం మొత్తం గిరిజన జాతికి చెందినదిగా, గుడి నిర్మాణం చేసి గిరిజన జాతికి అంకితం చేస్తానని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. దానిని జీర్ణించుకోలేని మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ దిగజారుడు మాటలు మాట్లాడుచున్నాడు. ఇకనైనా మానుకోకపోతే గిరిజన జాతి చేతిలో ప్రజాక్షేత్రంలో మరొక్కసారి బుద్ధి చెబుతారని హెచ్చరిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానం.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, భూక్య వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వసంతరావు, అయుబ్ ఖాన్, దామర కొండ ప్రవీణ్, మాజీఉపసర్పంచ్ చిన్న వెంకన్న, తాజుద్దీన్, నవాజ్, బాదావత్ సుమన్, బానోతు మహేష్, సేవల్, మెండు శేఖర్ రెడ్డి, తేజావత్ మహేష్, వీరు పాల్గొన్నారు

## విజేతలైన క్రీడాకారులకు

# బహుమతుల అందజేత



2

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**వీరాంజనేయ మిల్లుపై 6ఏ కేసు నమోదు**

**ఓ రేషన్ డీలర్ నుండి నేరుగా మిల్లులోకి బియ్యం: వివరాలను వెల్లడించిన రెవెన్యూ అధికారులు**



**మహబూబాబాద్, కేసముద్రం , నవభూమి :-** కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారులోని వీరాంజనేయ రైస్ మిల్లులో శుక్రవారం నాడు సివిల్ సప్లై అధికారుల సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పక్క గ్రామంలోని ఓ రేషన్ డీలర్ నుండి 15 క్వింటాళ్ల బియ్యం వీరాంజనేయ రైస్ మిల్లుకు తరలిస్తున్నారని సమాచారం తెలియడంతో దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ రేషన్ బియ్యాన్ని మిల్లు నిర్వాహకులు నూకలుగా పట్టి విక్రయిస్తున్నారని తెలిపారు. మిల్లుపై 6 ఏ కేసు నమోదు చేసి బియ్యాన్ని సీజ్ చేసి ఏంఎల్ పాయింట్ కు తరలించామని తెలిపారు. మండలంలో రేషన్ డీలర్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుందని వీరిపై సివిల్ సప్లై అధికారులు దాడులు జరిపి ప్రజల బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కులగనణ సర్వేలో పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి

**నమోదుకు మరో అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం**

**కులగణనలో పాల్గొనని వారు వివరాల నమోదును సద్వినియోగం చేసుకోగలరు**

**ఇంతకు ముందు సర్వేలో పాల్గొనని వారి వివరాల కోసమే అవకాశం**

**జిల్లా కాంగ్రెస్ పార్టి ఓబిసి చైర్మన్ లొక్కుంట్ల ప్రవీణ్ కుమార్**



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 16** కుల గణన సర్వేలో పాల్గొని వివరాలను నమోదు చేసుకుంటు ప్రభుత్వమిచ్చిన ఈయొక్కఅవకాశాన్ని ప్రతి ఒక్క బీసీ సభ్యులు సద్వినియోగ పరచుకొని విజయ వంతం చేయాలని జిల్లాకాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మెన్ లొక్కుంట్ల. ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈనెల16 నుంచి 28వతేది వరకు కులగణన వివరాల నమోదుకు ప్రభుత్వం మరొక అవకాశం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో బిసిలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవ%శ%తం చేయాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాల కోసం టోల్ ఫ్రి. నెంబర్ 040-21111111సంప్రదించాలని తెలిపారు. ఈ పోన్ నెంబర్కు సంబంధించిన ఏన్యూమరేటర్లు వారి వారి ఇంటికి వచ్చి సర్వే వివరాలను నమోదు చేసుకుంటారని తెలిపారు. గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో 3లక్షల.56వేల323వందల మంది కుటుంబాలుపాల్గొనలేక పోయినారని వారి కోసం ప్రభుత్వం మరొకసారి అవకాశాన్ని కల్పించిందని,ఈయొక్క అవకాశాన్ని బిసిలు సద్వినియోగ పరచుకొని నమోదు వివరాలను అందజేయాలని కోరారు. బీసీ కుటుంబ సర్వే వివరాల కోసం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కూడా నమోదు చేసుకోవచ్చని లొక్కుంట్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. తెలిపారు.

### సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించిన గిరిజనులందరికీ

# ధన్యవాదాలు- జర్పుల దశరథ్ నాయక్

- గ్రామ పంచాయతీలుగా ఉన్న తండాలను రెవెన్యూ పంచాయతీలుగా మార్చాలి
- బంజారా లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో చేర్చాలి







**కడ్తాల్,ఫిబ్రవరి 15,నవభూమిన్యూస్ కల్వకుర్తి(ప్రతినిధి):-**గిరిజన ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని మునుపెన్నడు కనీ విని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన కడ్తాల్ మండల బంజారా ముద్దుబిడ్డలకు అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లకు పెద్దలకు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న బంజారా ముద్దు బిడ్డలు పార్టీలకతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని సేవాలాల్ జయంతిని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బంజారా లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే బంజారా గ్రామపంచాయతీని రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటినుండి మండలంలో గాని రాష్ట్రంలో ఎక్కడైనా సరే గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చిన తన ప్రాణాన్ని అడ్డుపెట్టి కాపాడుకుంటానని తెలిపారు. ఇప్పటినుండి గిరిజనులు ఎవరు చేతి కింద పని చేసి బతకాల్సిన అవసరం లేదని తన జాతిజనుల కోసం పోరాడాలని సూచించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనుల ఐక్యతను చాటి చెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు జిల్లా గిరిజన నాయకులు మండల గిరిజన నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీసర్పంచులు,మాజీఉపసర్పంచులు గిరిజనసంఘనాయకులు పాల్గొన్నారు

### విజేతలైన క్రీడాకారులకు

# బహుమతులు అందజేత





**తొర్రూరు, నవభూమి :** యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులకు ఆదివారం బహుమతులను అందజేశారు. బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి ఆర్జేఆర్ఎం డిగ్రీ కళాశాల మరిపెడ బాలికలు, ద్వితీయ బహుమతి చిన్న గూడూరు గ్రామ బాలికలు, గెలుచుకున్నారు. బాలుర వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి మహబూబాబాద్ విద్యార్థులు, ద్వితీయ బహుమతి వెలికట్ట విద్యార్థులు గెలుచుకున్నారు. 200 మీటర్లు పరుగు పందెం బాలికల విభాగంలో జె.నిఖిత, ద్వితీయ ఎస్. బబ్లీ, బాలుర విభాగంలో ఈ.సిద్దు, ద్వితీయ జి. రాజేష్ బ్యాట్మెంటన్ బాలుర బి.వివేక్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని క్రీడా విభాగాలలో మంచి నైపుణ్యాన్ని సాధించడానికి ఈ గ్రామీణ ప్రాంత క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడ నిర్వాహకులు మరియు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ నేటి యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అలాంటి యువతను ప్రోత్సహించి వారి యొక్క నైపుణ్యాన్ని వెలికితీయడం కొరకు నెహ్రూ యువ కేంద్రం వారికి అన్ని విధాలుగా అవకాశాలను కల్పిస్తూ మున్ముందు ఎన్నో కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి వారి యొక్క ప్రతిభ కనబరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మల్లయ్య, జలకం శివకుమార్, భాస్కర్, నర్మద పాల్గొన్నారు.

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన వరంగల్ ఆర్ఎం,డీఏంలు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 16** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆదివారం ఉదయం బస్సు,లారీ ఢీకొన్న విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశిలించి స్థానికులను వరంగల్ డిప్యూటీ ఆర్ఎం,భాను కిరణ్, (వరంగల్ వన్ డిపో )డీఏం మోహన్ రావులు అడిగి తెలుసు కొన్నారు. అనంతరం చౌరస్తాలోనూ కలియ తిరిగి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులుపాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డిని కోరారు,

# ప్రయత్నం, పట్టుదలతోనే విజయం: జిల్లా సంక్షేమ అధికారి





**మహబూబాబాద్, ఫిబ్రవరి 16,నవభూమి:** బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు ఆదివారం మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల్లో అత్యాధునిక వసతులు, సౌకర్యాలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ శిక్షణా తరగతుల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు సబ్జెక్టు నిపుణులను నియమించారు. ఇందులో ఓం ప్రకాష్ (సామాజిక శాస్త్రం), సదయ్య (గణితం), అశోక్ (సామాజిక శాస్త్రం), శ్రీధర్ (హిందీ), సత్యనారాయణ (ఇంగ్లీష్), రామ్మోహన్ (జీవశాస్త్రం), సురేష్ (తెలుగు) వంటి అధ్యాపకులు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు యాలాద్రి, వీరన్న, ఎల్లస్వామి, శ్రీలత, రజిని, ధనలక్ష్మి, వెంకన్న, హిమబిందు, పూర్ణచందర్ సహా పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన ఝూన్సి రెడ్డి

## పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝూన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 16** పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి, శివంగ, సోమేశ్వర, బృందావన గార్డెన్లలో ఆదివారం నిర్వహించిన పలు వివాహ వేడుకలకు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల. ఝూన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై,నూతనవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వివాహమనేది పవిత్ర మైన బంధమని,. ఈకొత్త దాంపత్య జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు ఆనందంగా, సౌభాగ్యంగా జీవించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఒక కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాల%శీ%టే పరస్పర అవగాహన ప్రేమ గౌరవం ముఖ్యమైనవని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వధూవరుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

## బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 16** జిల్లాలోని పాలకుర్తి మండలం శాతపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీరెల్లి లక్ష్మయ్య రేణుక దంపతుల కూతురు మానస వివాహం దేవరుప్పుల మండల కేంద్రంలోని యంయన్ఆర్ గార్డెన్ లో ఆదివారం జరగగా, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగపురం ఇందిరను కలసి పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 16** టీపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సోదరుడు కర్రోల భాస్కర్ ఇటీవల మరణించడంతో చేర్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. అయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. అనంతరం సింగపురం.ఇందిరను పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలియ జేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం నిలిపివేత

**మహబూబాబాద్ ఫిబ్రవరి 16, నవభూమి:** మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని జిల్లా అధికారులు వెల్లడించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణి కార్యక్రమం మళ్లీ ప్రారంభిస్తామని జిల్లా యంత్రాంగం పేర్కొంది.

# ప్రశాంతంగా ముగిసిన కాలేజి ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష





**కాటారం,ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలుర కళాశాల లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష ను ఆదివారం రోజున నిర్వహించారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్ కు మొత్తం 320 మంది విద్యార్థులను కెటాయించగా 295 మంది విద్యార్థులు హాజరు కాగా,25 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లుగా చీఫ్ సూపరెండెంట్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన గురుకులాల డిసీఓ,ప్రిన్సిపాల్,డిపార్ట్మెంట్ ఆఫీసర్ మాధవి,వైస్ ప్రిన్సిపల్,అబ్జర్వర్ ఎన్.నాగమణి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు పరీక్ష అనంతరం కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపల్,డిప్యూటి వార్డెన్, ఉపాధ్యాయుల అధ్వర్యంలో పులిహోర పాకెట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గురుకులాల డిసిఓ/ప్రిన్సిపల్ ఎచ్.రాజేందర్,వైస్ ప్రిన్సిపాల్ మాధవి,డిప్యూటీ వార్డెన్ ఎన్.నరేష్ తదితరులు పాల్గొన్నట్లు కాటారం గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.

# డివైఎఫ్ఐ చింతకాని గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్







**కాటారం,ఫిబ్రవరి 16 నవభూమి** ప్రతినిధి:కాటారం మండలం లోని చింతకాని గ్రామ డివైఎఫ్ఐ కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఉండే సమస్యలపై యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చ్ నెల 25,26 తేదీలలో జరగబోయే మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభల తర్వాత జిల్లాలో పోల్ శుద్ధి కర్మాగారం సిమెంట్ కర్మాగారం కోసం నూతన కార్యచరణ చేయబోతుందని దీంట్లో యువకులంతా భాగస్వామ్యం కావాలని అన్నారు. అంతేకాదు యువతలో సమైక్యత నైతిక అభివృద్ధిని పెంచేందుకు డివైఎఫ్ఐ వినూత్న కార్యక్రమాలను తీసుకు పోతుందని,దీనికి డివైఎఫ్ఐ గ్రామ మండల కమిటీలు అన్ని పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం చింతకాని లో గ్రామ అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. చింతకాని గ్రామ అధ్యక్షులుగా దేవరాజు,కార్యదర్శిగా విశ్వాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భూక్యా నవీన్,జిల్లా కార్యదర్శి అత్కూరీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2008 అభ్యర్థులకు కౌన్సిలింగ్ - 40 మందికి ఉత్తర్వులు





**మహబూబాబాద్ ఫిబ్రవరి 16, నవభూమి:** డీఎస్సీ 2008 సెలెక్టెడ్ అభ్యర్థులకు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం (ఐడిఓసి సమావేశ మందిరం) లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బి) లెనిన్ వత్సల్ టొప్పో సమక్షంలో మొత్తం 52 అభ్యర్థుల్లో 40 మందికి ఒప్పంద ప్రాతిపదికన ఉత్తర్వులు అందజేశారు. కౌన్సిలింగ్‌లో భాగంగా మైదాన ప్రాంతంలో 37 మందికి, ఏజెన్సీ ప్రాంతంలో 3 మందికి పోస్టింగ్ ఆర్డర్లు మంజూరు చేశారు. ఈ ఉత్తర్వులను 100 రూపాయల బాండ్ పేపర్‌పై సంతకం చేసి జిల్లా విద్యాధికారి (డీఈఓ) కు అందజేశారు. నియమితులైన ఉపాధ్యాయులు సోమవారం రోజున సంబంధిత మండల విద్యాధికారులు / డ్రాయింగ్ అధికారి వద్ద హాజరై తమ విధుల్లో చేరాలని సూచించారు. ఎన్నో రోజులుగా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చామని మహబూబాబాద్ జిల్లా డీఈఓ డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి తెలిపారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రాజేశ్వర్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ సంతోష్, సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# దేవర్పుల మండలంలోని వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సి రెడ్డి

## పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 16** దేవరుప్పుల మండలంలో నిర్వహించిన పలు వివాహవేడుకలకు ఆదివారంపాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై,నూతనవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వివాహమనేది ఒక పవిత్రమైన బంధమని, ఈకొత్త దాంపత్య జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు ఆనందంగా, సౌభాగ్యంగా జీవించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఒక కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలి అంటే పరస్పర అవగాహన ప్రేమ గౌరవం ఆప్యాయత ముఖ్యమైనవని అన్నారు.. ఈకార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వధూవరుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పలుశుభ కార్యక్రమాల్లో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామాల్లో ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళితే కాటారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుంటి మల్లయ్య మనుమడు సాయి కిరణ్ - ప్రీతి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసాడు. అలాగే బస్వాపూర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి సుస్మిత - రాకేష్ ల వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన కామిడి పద్మ - శ్రీనివాస్ రెడ్డి ల కుమారుడు కామిడి సందీప్ రెడ్డి - నిత్యా రెడ్డి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు. తదుపరి చిదినపల్లి (దంతలపల్లి) గ్రామానికి చెందిన ఒళ్లేపు రాం - మన్విత, ఓల్లేపు లక్ష్మణ్ - వరలక్ష్మి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆరెల్లి కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలు కాటారం మండల కేంద్రం లోని బిఎల్ఎం గార్డెన్ లో జరుగగా జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ కార్య క్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మండల మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిధులు వృథా : కిషన్ రెడ్డి

**వరంగల్ నవభూమి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో నాసిరకం ఖనిజం లభిస్తుంది. అక్కడ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిధులు వృథా అవుతాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి(%ఖఉంష్ణ్రుఅ =వ౨౨ఎ%) అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని బిజెపి చెప్పలేదని అన్నారు. రాష్ట్రంలో చేసిన కులగణన ఏ ఒక్క బీసీ సంఘం కూడా అంగీకరించడం లేదన్నారు. రాష్ట్రంలో సర్వే పూర్తి అయి, బీసీ సంఘాలు సమర్థిస్తే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం చేపిస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జంగా.రాఘవ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్,జంగా.రాఘవ రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 16** పాలకుర్తి మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు కత్తుల.నరేష్ సోదరి వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,జంగా.రాఘవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన.వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏడవెల్లి.సోమ మల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**వనపర్తి నవభూమి :** అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శని వారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనం తరం మాట్లాడుతూ సంక్షేమ పథకాల విషయంలో ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని సూ చించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాజీనా మా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలపై మండిపడ్డారు. దమ్ముంటే తండ్రీ కొడుకులు, బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని.. మీకు డిపాజిట్లు కూడా గల్లం తవ్వడం ఖాయమని సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయిం చిన మీరు నేడు గ్రామగ్రామాన హరికథలు చె ప్తే నమ్మేవారు ఎవరూ లేరని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జడ్పీటీసీ వరకు ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

